సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం । 3 । సెప్టెంబర్ । 2022



అస్తమించే వేళ సప్తవర్ణాలతో భానుడు కనివిందు చేశాడు. బడదనాంపల్లి అటవీ ప్రాంతంలో ఆహ్లాదాన్ని పంచిన ఈ దృశ్యం ప్రకృతి ప్రేమికులను మంత్రముగ్ధుల్ని చేసింది. - రాజవొమ్మంగి



చట్టాలపై అవగాహన

చింతపల్లి రూరల్: చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి రెడ్డి ప్రసన్న సూచించారు.

ప్రజల గుండెల్లో పదిలం

వాడవాడలా వైఎస్ వర్ధంతి

దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పలు కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పలువురు పేర్కొన్నారు. ఆయన వర్ధంతిని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు శుక్రవారం వాడవాడలా నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పాడేరులో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన పాతబస్టాండ్‌లోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్భ నర్సింగరావు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు తదితరులు పాలాభిషేకం నిర్వహించారు. జిల్లా ఆస్పత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు, వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జి.మాడుగుల జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అరకులోయలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వర్ధంతి నిర్వహించాయి. వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో రైతులకు రాయితీపై రాజ్‌మా విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. అడ్డతీగల మండలం ఎల్లవరం మెయిన్‌రోడ్డులోని వైఎస్ విగ్రహానికి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. ముంచంగిపుట్టులో వైఎస్ విగ్రహానికి జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి, ఆయన అందించిన సేవలను ప్రస్తుతించారు. పాలాభిషేకం నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



పాడేరులో విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, డాక్టర్ నర్సింగరావు, ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు, ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ వెంకటలక్ష్మి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నేతలు



అడ్డతీగల మండలం ఎల్లవరంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



అరకులోయలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ముంచంగిపుట్టులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, వైఎస్సార్‌సీపీ నేతలు, అభిమానులు తదితరులు

న్యూస్‌రీల్

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మారేడుమిల్లి: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఐసీడీఎస్ సీడీపీవో వీఎస్. ప్రసన్న శుక్రవారం తెలిపారు. మండలంలోని దొరచింతలపాలెం పంచాయతీ పరిధిలోని దారవాడ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త, చావడికోట పంచాయతీ పరిధిలోని ఉప్పరగోతుల కొత్తవీధి కేంద్రంలో మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులు ఖాళీ ఉన్నట్టు తెలిపారు. టెన్త్ పాసై, స్థానిక వివాహిత, 21 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు గల ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. దరఖాస్తులను ఈ నెల 12లోగా అందజేయాలని ఆమె సూచించారు.

సచివాలయాల్లో స్పందన నిర్వహణ తప్పనిసరి

● డీఎల్‌డీవో కోటేశ్వరరావు



మాట్లాడుతున్న డీఎల్‌డీవో కోటేశ్వరరావు

మారేడుమిల్లి: ప్రతీ సచివాలయంలో కూడా స్పందన కార్యక్రమం విధిగా నిర్వహించి, స్పందనలో వచ్చిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డీఎల్‌డీవో కె. కోటేశ్వరరావు సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వివేక్‌తో కలిసి మండల సచివాలయం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.

పర్యాటక ఎక్స్‌లెన్స్ అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

సాక్షి, పాడేరు : ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని పర్యాటక ఎక్స్‌లెన్స్ అవార్డులను పర్యాటకశాఖ అందిస్తుందని జిల్లా పర్యాటక శాఖ అధికారి జి.దాసు శుక్రవారం తెలిపారు. పర్యాటక రంగంలో వ్యక్తిగత, సంస్థగత పరమైన 40 విభాగాల్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఎంపికైనవారికి ప్రపంచ పర్యాటక దినోత్సవం నాడు పర్యాటకశాఖ ఎండీ కన్నబాబు చేతుల మీదుగా అవార్డులను అందజేస్తామన్నారు. ఔత్సాహికులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని వాటిని పూరించి ఏపీటూరిజం కార్యాలయం, విజయవాడ వారికి అందజేయాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు 6309942028లో లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీటీవోయూఆర్ఐఎస్ఎం.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో సందర్శించాలని కోరారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు



సాక్షి, పాడేరు : మావోయిస్టులకు వ్యతిరేకంగా పాడేరు ఆర్టీసీ కాంప్లెక్సు, పాతబస్టాండు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సెంటర్‌లో పోస్టర్లు వెలిశాయి. మావోయిస్టుల హింసాత్మక చర్యలు, పోలీసులు యువత భవితకు తీసుకుంటున్న చర్యలను ఈ పోస్టర్లలో పొందుపరిచారు.

సోషల్ మీడియా వేదికగా పథకాలపై విస్తృత ప్రచారం



సురేష్‌కుమార్, గోపాలకృష్ణను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డాక్టర్ నర్సింగరావు

సాక్షి, పాడేరు : వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా వేదికగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమితులైన తెడబారికి సురేష్‌కుమార్, కోకన్వీనర్ కొంతేరి గోపాలకృష్ణలను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ నర్సింగరావు సత్కరించారు.

పరిశ్రమలశాఖ అధికారిపై ఫిర్యాదు

సాక్షి,పాడేరు : పరిశ్రమల శాఖ అధికారి సూర్యప్రకాష్‌పై చర్యలు తీసుకోవాలని దళిత, గిరిజన మహిళలు కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అడ్డతీగల మండలం పాపంపేట గ్రామానికి చెందిన దళిత, గిరిజన మహిళలు దడాల లక్ష్మి, మేక వెంకటలక్ష్మి, బుల్లమ్మ, నాగలక్ష్మి, రాజేశ్వరి తదితరులు తమ వద్ద నుంచి పరిశ్రమలశాఖ అధికారి సూర్యప్రకాష్ రూ.40వేల నుంచి రూ.70వేల వరకు అక్రమంగా వసూలు చేశారని ఆరోపించారు. అప్పట్లో తూర్పుగోదావరి జిల్లాలో తమ గ్రామం ఉండేదని, పరిశ్రమల శాఖ అధికారి సూర్యప్రకాష్ కాకినాడలో పనిచేసేవారని వారు తెలిపారు. జగనన్న బడుగు వికాసం పథకంలో ట్రాక్టర్లు కొనుగోలు చేశామని, ఆ సబ్సిడీ సొమ్ము ఒక్కొక్కరికి ప్రభుత్వం నుంచి రూ.4లక్షల వరకు రావాల్సి ఉందన్నారు. ఇంత వరకు సబ్సిడీ సొమ్ము ప్రభుత్వం నుంచి సుమారు రూ.60 లక్షల వరకు రావాల్సి ఉందన్నారు. పరిశ్రమల అధికారి నిర్లక్ష్యం వల్ల 17 మంది దళిత, గిరిజన మహిళలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వారికి కలెక్టర్ హామీ ఇచ్చారు.



కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న దళిత, బాధిత మహిళలు

చింతపల్లి ఏఎస్పీగా ప్రతాప్ శివకిశోర్

● బాధ్యతలు స్వీకరణ



చింతపల్లి: చింతపల్లి ఏఎస్పీగా ప్రతాప్ శివకిశోర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ అదనపు ఎస్పీగా పనిచేసిన తుషార్ డూడికి కడప జిల్లా ఎస్పీగా బదిలీ అయింది. ఆయన స్థానంలో గ్రాహౌండ్స్ కమాండెంట్‌గా పనిచేసిన నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు చెందిన ప్రతాప్ శివకిశోర్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యంలో పనిచేసే అవకాశం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఏజెన్సీ ప్రాంత గిరిజనులు ప్రశాంత వాతావరణం కోరుకుంటున్నారని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ సతీష్‌కుమార్ సహకారంతో గిరిజనులకు మెరుగైన సేవలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

వైద్య సిబ్బందికి రోగులు సహకరించాలి

జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



వైద్యాధికారితో మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు: ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులు వైద్య సిబ్బందికి సహకరించాలని అప్పుడే ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు,సిబ్బంది ఎంతో సేవభావంతో పని చేస్తారని జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. స్థానిక సీహెచ్‌సీని శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడారు. అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అంకితభావంతో సేవలందిస్తున్న వైద్యాధికారి జ్ఞానేశ్వరిని ఆమె అభినందించారు. వ్యాధుల ప్రభావం తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాల్లోనే ప్రసవాలు జరిగేలా ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. ఎంపీపీ సీతమ్మ, వైస్‌ఎంపీపీ భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, సర్పంచ్‌లు రమేష్, భాగ్యవతి, నరసింగరావు, నీలకంఠం, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మీ, కమల, పార్వతమ్మ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో సమస్యలు పరిష్కరిస్తాం

- మైదాన ప్రాంతాల నుంచి డిప్యుటేషన్‌పై అధ్యాపకులు
- ఎంపీ, ఎమ్మెల్యేల నిధులతో కళాశాల అభివృద్ధి
- తక్షణ సౌకర్యాల కల్పనకు రూ.17 లక్షలు మంజూరు
- నాడు-నేడులో రూ.25 లక్షలతో ప్రహరీ నిర్మాణం
- కలెక్టర్ సుమిత్‌కుమార్



ఎస్ఎఫ్ఐ, ఆదివాసీ జేఏసీ నేతలతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్



అరకులో డిగ్రీ కళాశాల సందర్శనకు వెళ్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

సాక్షి, పాడేరు : అరకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అన్ని సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ సుమిత్‌కుమార్ హామీ ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ, ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులు శుక్రవారం పాడేరు ఐటీడీఏ ఎదుట ఆందోళన చేపట్టారు. అరకు మహిళా డిగ్రీ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని, పూర్తి స్థాయిలో అధ్యాపకులను నియమించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వారంతా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కరించాలనే లక్ష్యంతో ఐటీడీఏ స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులను కూడా వదిలి అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో కలిసి అరకు మహిళా డిగ్రీ కళాశాలను శుక్రవారం సందర్శించామన్నారు. అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం, ఇతర మౌలిక వసతుల కల్పనకు తక్షణమే రూ.15లక్షలు మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. నాడు-నేడు పథకంలో రూ.25 లక్షలతో ప్రహరీని నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. అరకు ఎంపీ, ఎమ్మెల్యేలు తమ నిధుల నుంచి కళాశాల అభివృద్ధికి ఖర్చు చేయడానికి ముందుకు వచ్చారని తెలిపారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ రూ.10 లక్షల మంజూరుకు ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన వివరించారు. మహిళా డిగ్రీ కళాశాలలో పూర్తిస్థాయి అధ్యాపకుల నియామకానికి డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమశాఖ మంత్రి, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి శాశ్వత నియామకాలకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాజమండ్రిలో ఉన్న విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులతో మాట్లాడి ఇతర ప్రాంతాల్లోని అధ్యాపకులను డిప్యుటేషన్‌పై నియమిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా చదువుపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఆయనకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ డి.గంగరాజు, రాష్ట్ర ఆదివాసీ జేఏసీ నేతలు రామారావుదొర, రాంబాబు, ఎస్.గంగరాజు, బి.మాధవరావు, మహేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు ప్రభుదాసు, ధనలక్ష్మి, కిన్నెరి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల సందర్శన

అరకులోయ రూరల్: అరకు డిగ్రీ కళాశాలను శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సందర్శించారు. తరగతి భవనాలు, వసతి గృహాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. వారి నుంచి సమస్యలు తెలుసుకున్నారు. యుద్ధప్రాతిపదికన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని వారు వివరించారు. ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో వెంకటేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఐటీడీఏ స్పందనకు 85 వినతులు

- తక్షణ పరిష్కారానికి చర్యలు
- ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ



స్పందనలో అర్జీదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ

సాక్షి, పాడేరు : స్పందనలో స్వీకరించిన సమస్యల పరిష్కారమే అధికారుల లక్ష్యం కావాలని ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ సూచించారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో వివిధ మండలాల అర్జీదారుల నుంచి 85 వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. స్పందన సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోందన్నారు. సమస్యను పరిష్కరించి ఫిర్యాదుదారులకు సమాచారం అందించాలన్నారు. ఈ నెల ఒకటి నుంచి ఉద్యోగులందరికీ బయోమెట్రిక్ విధానం అమలు చేస్తున్నామన్నారు. అరకులోయ మహిళా డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థినులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులతో మాట్లాడారు. ప్రభుత్వం బాలికా విద్యకు ప్రాధాన్యమిస్తోందన్నారు. కళాశాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గిరిజన విద్యార్థులకు సివిల్స్ కోచింగ్ ఇస్తున్నామని, ఐఏఎస్ కలలను గిరి పుత్రులు సాకారం చేసుకోవాలని సూచించారు. కొయ్యూరు మండలం జగమ్మఖలపాలెంకు చెందిన మాతె సన్యాసిరావు, ఎం.బాలయ్య, తదితర 36 మంది రైతులు అటవీహక్కు పత్రాలు మంజూరు చేయాలని పీవోను కోరారు. ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి ఎంపీపీ పాఠశాల జులైలో కురిసిన వర్షాలకు కూలిపోయిందని, పునర్నిర్మాణం చేపట్టాలని కె.ప్రసాద్‌రావు అనే వ్యక్తి విన్నవించారు. ఇందుకు రూ.13లక్షలు మంజూరు చేసామని, త్వరలో నిర్మాణం చేపడతామని పీవో తెలిపారు. అనంతగిరి మండలం మద్దిగరువు, వేలమామిడి గ్రామాలకు రోడ్డు మంజూరు చేయాలని, పి.లక్ష్మణ్ వినతిపత్రం సమర్పించారు. హుకుంపేడ మండలం దుర్గం పంచాయతీ తోట కూరపాడుకు పాఠశాల భవనం మంజూరు చేయాలని, ముంచంగిపుట్టు మండలం గాదెలబురుగు పాఠశాల భవనం ప్రారంభించాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. జి.మాడుగుల మండలం బొయితిలి పంచాయతీ మరతకొండ, పూనతికమెట్ట గ్రామస్తులు రోడ్డు మంజూరుకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ కుమార్, గిరిజన సంక్షేమ డీడీ ఐ.కొండలరావు, ఈఈ డీవీఆర్ఎం రాజు, డీఎఫ్‌వో వినోద్‌కుమార్, పంచాయతీరాజ్ ఈఈ కొండయ్యపడాల్, ఆర్అండ్‌బీ ఈఈ బాలసుందరబాబు, డీఈవో డాక్టర్ పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో మెరుగైన పాలన

అడ్డతీగల: గ్రామసచివాలయ వ్యవస్థతో పాలన అందుబాటులోకి వచ్చిందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. ఎల్లవరంలో శుక్రవారం ఆమె పలువురు పింఛనుదారులకు నగదు అందజేశారు.ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థతో సౌకర్యాలు మరింత అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రతీనెలా ఒకటో తేదీన వారు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారని, దీనివల్ల అవ్వాతాతలకు అవస్థలు తప్పాయని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పేర్కొన్నారు.



ఎల్లవరంలో పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

లంపీ చర్మవ్యాధిపై అవగాహన అవసరం

పాడేరు పశు సంవర్థక శాఖ ఏడీ రాజా రవికుమార్

జి.మాడుగుల: పశువుల్లో ప్రబలే లంపీ చర్మ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని పాడేరు పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రాజా రవికుమార్ సూచించారు. స్థానిక రైతు భరోసా కేంద్రం ఆవరణలో శుక్రవారం గిరి రైతులకు పశు విజ్ఞానబడి కార్యక్రమంలో భాగంలో లంపీ స్కిన్ డిసీజ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటువంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశు పెంపకందారులు పశువైద్యశాఖ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. లంపీ చర్మవ్యాధి ప్రభావం దేశవ్యాప్తంగా ఎక్కువగా ఉందన్నారు. పశువుల్లో కాప్రిపాక్స్ వైరస్ కారణంగా ఈ వ్యాధి సంభవిస్తుందని ఆయన వివరించారు. దీని బారిన పడిన పశువులకు జ్వరం సోకడమే కాకుండా చర్మంపై గడ్డలు ఏర్పడతాయన్నారు. వాటి నుంచి దోమలు రక్తపీల్చడం ద్వారా అధికస్రావం అవుతుందన్నారు. మండల పశువైద్యాధికారి సుజనకుమారి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పాడేరు పశుసంవర్థక శాఖ ఏడీ రాజా రవికుమార్

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని బి–కాలనీలో 7వ వార్డు సభ్యుడు శివ తన సొంత నిధులతో చేపట్టిన ఇంటింటికీ స్ప్రేయింగ్ పనులను ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ శుక్రవారం ప్రారంభించారు. పరిసరాలు పరిశుభ్రతతో ఆరోగ్యం చేకూరుతుందన్నారు. వార్డు సభ్యుడు సేవలను కొనియాడారు. గంగాధరస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


స్ప్రేయింగ్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ

సేవే పరమావధిగా..

- గ్రామాల్లో మహానేత వైఎస్సార్ వర్ధంతి
- వాడవాడలా సేవా కార్యక్రమాలు


పాడేరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు పాలు, రొట్టె పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి, డాక్టర్ నర్సింగరావు, ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, నాయకులు


అరకులోయలో విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ


అనంతగిరిలో రోగులకు రొట్టెలు పంపిణీ చేస్తున్న నాయకులు


ముంచంగిపుట్టులో రొట్టెలు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్పర్సన్ సుభద్ర


జీకే వీధిలో చీరలు పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్పర్సన్ జల్లి హలియారాణి, నేతలు

సాక్షి, పాడేరు: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పాడేరు, అరకులోయ, రంపచోడవరం నియోజకవర్గాల్లో శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించి, మహానేతపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.


జి.మాడుగుల పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, పాలు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ వెంకటలక్ష్మి


పెదబయలు పోలీసు స్టేషన్‌కు కుర్చీలు అందజేస్తున్న నాయకులు

జాతీయ గిరిజన సదస్సుకు రాంగోపాల్‌కు ఆహ్వానం



జి.మాడుగుల: ఛత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్, గుజరాత్‌లలో ఈనెల 11, 12 తేదీల్లో నిర్వహిస్తున్న జాతీయ గిరిజన సదస్సుకు ఆహ్వానం అందినట్టు భారతీయ ఆదివాసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గడుతూరి రాంగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివాసీ సమన్వయ్ మంచ్ ఆధ్వర్యంలో నేషనల్ కో–ఆర్డినేషన్ ఫోరం సారథ్యంలో ఆదివాసీల హక్కులపై నిర్వహించనున్న సదస్సులో పాల్గొననున్నట్టు పేర్కొన్నారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రముఖులతో చర్చించి, పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

కేజీబీవీలో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు

వై.రామవరం: చవిటిదిబ్బలు కేజీబీవీలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు డీఈవో రమేష్, ప్రిన్సిపాల్ సుంకర జ్యోత్స్న శుక్రవారం ప్రకటనలో తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లిషు, గణితం, భౌతికశాస్త్రం, పౌరశాస్త్రం తదితర సబ్జెక్టుల ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని, పీజీ, డిగ్రీ, బీఎడ్ చేసిన అభ్యర్థులు అర్హులుగా పేర్కొన్నారు. ఈనెల 7వ తేదీలోగా తోటకూరపాలెం కేజీబీవీలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.


క్రైమ్ కార్నర్

ఊబిలో కూరుకుపోయి గిరిజన యువకుడు మృతి

రాజవొమ్మంగి : మండలంలోని వాతంగి పంచాయితీ ఓకుర్తి గ్రామంలో ఓ జలాశయంలోకి దిగిన కెచ్చిల అబ్బాయిరెడ్డి (28) మరణించారు. గురువారం సాయంకాలం జలాశయంలో అబ్బాయిరెడ్డి గల్లంతయ్యాడు. కాసేపటికి చీకటి పడిపోవడంతో స్థానికులు నిస్సహాయ స్థితిలో పడ్డారు. సమాచారం తెలిసిన జడ్డంగి పోలీసులు ఎస్సై షరీఫ్ ఆధ్వర్యంలో సంఘటనా స్థలానికి వచ్చి గజ ఈతగాళ్ళ సాయంతో శుక్రవారం మృతదేహాన్ని బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై షరీఫ్ అందించిన సమాచారం మేరకు అబ్బాయిరెడ్డి స్వగ్రామం మండలంలోని కరుదేవపాలెం. ఓకుర్తి గ్రామంలోని తన బాబాయి బచ్చల రాజుబాబు ఇంటికి వచ్చి గత 15 రోజులుగా వ్యవసాయ పనుల్లో సహాయ పడుతున్నాడు. గురువారం సాయంకాలం బట్టలు ఉతికేందుకు దగ్గరలోని నెమలిపిట్ట రిజర్వాయర్ వద్దకు వెళ్ళాడు. అనంతరం స్నానం చేసేందుకు నీళ్ళలో దిగాడు. ఈత కొడుతున్న అబ్బాయిరెడ్డి కాసేపటికి కనిపించకపోవడంతో గట్టుపై వున్న కొంత మంది పిల్లలు గ్రామంలోని పెద్దవాళ్ళకు సమాచారం ఇచ్చారు. చివరికి అబ్బాయిరెడ్డి విగతజీవునిగా కనుపించాడు. కాగా అబ్బాయిరెడ్డికి తల్లి, తండ్రి, తమ్ముడు, చెల్లి వున్నారు. అందివచ్చిన అబ్బాయిరెడ్డి ఈ విధంగా మరణించడంతో ఆ పేద కుటుంబం దుఃఖసాగరంలో మునిగిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


అబ్బాయిరెడ్డి మృతదేహం

సారా బట్టీలపై దాడులు


సారాబట్టీలపై దాడులు నిర్వహించిన పోలీస్, ఎక్సైజ్, ఎస్ఈబీ సిబ్బంది


సారా పులుపు ధ్వంసం అనంతరం పాత్రలను చూపుతున్న మహిళలు

అనంతగిరి: కాశీపట్నం, చిలకలగెడ్డ పరిసర ప్రాంతాల్లో నాటుసారా బట్టీలపై పోలీస్, ఎక్సైజ్, ఎస్ఈబీ, సంయుక్త దాడులు నిర్వహించాయి. శుక్రవారం జరిపిన దాడుల్లో 250 లీటర్ల సారా, 200 లీటర్ల పులుపును ధ్వంసం చేశారు. ఎక్సైజ్ డీఎస్పీ రాజు, అరకు సీఐ దేముడుబాబు, ఎక్సైజ్ సీఐ గణబాబు, ఎస్‌కోట ఎక్సైజ్ సీఐ ధర్మారావు మాట్లాడుతూ.. సారా నిర్మూలనకు గ్రామాల్లో యువత ముందుకు రావాలని, గ్రామాల్లో ఎవరైనా సారా అమ్మకాలు, తయారీ చేస్తే ఆ సమాచారం అందించాలన్నారు. సారా తయారీ, సేవించడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సారా అమ్మకాలు చేపడుతున్న వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతగిరి ఎస్ఐ కరక రాము, ఎస్ఈబీ ఎస్ఐ దాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

1,200 లీటర్ల పులుపు ధ్వంసం

కొయ్యూరు: కుటుంబాలను నాశనం చేస్తున్న సారాపై సమరభేరీ సాగించేందుకు మహిళలు ముందుకు వచ్చారు. తాజాగా శుక్రవారం చింతలపూడి పంచాయితీ గింజర్తి, సింగరాలపాడులో సారా తయారు చేస్తున్న ప్రాంతాలను కనుగొన్నారు. తయారు చేస్తున్న వంటపాత్రలను ధ్వంసం చేశారు. 1,200 లీటర్ల సారా పులుపును ధ్వంసం చేశారు. మహిళా పోలీసు సాయంతో మహిళలే దాడులు చేయడం విశేషం. గతంలోనూ ఇలాగే మహిళలు సారా బట్టీలపై దాడులు చేసేవారు. దీనిపై ఎస్ఐ రాజారావు మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం రావడం ఆనందంగా ఉందన్నారు. సారాపై దృష్టి సారిస్తామని చెప్పారు.

లారీ బోల్తా.. డ్రైవర్ మృతి


సోకింగ్ మృతదేహం


ఘాట్‌లో బోల్తాపడిన యాపిల్ లోడు లారీ

సాక్షి, పాడేరు : హిమాచల్‌ప్రదేశ్ నుంచి మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల మీదుగా విశాఖపట్నం రవాణా అవుతున్న యాపిల్ పండ్ల లారీ అదుపు తప్పి గురువారం సాయంత్రం పాడేరు ఘాట్‌లో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో రాజస్థాన్‌కు చెందిన డ్రైవర్ సోకింగ్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడని పాడేరు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. అలాగే ఈ ప్రమాదంలో క్లీనర్ చత్రీన్ తేలికపాటి గాయాలతో పాడేరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాక్సుల్లో ఉన్న యాపిల్ పండ్లకు కొంత నష్టం వాటిల్లింది. విశాఖపట్నానికి చెందిన యాపిల్ పండ్ల వ్యాపారులకు ఈ ప్రమాద ఘటన తెలియడంతో శుక్రవారం ఉదయాన్నే సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతి చెందిన డ్రైవర్ సోకింగ్ మృతదేహాన్ని పాడేరు జిల్లా ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

క్లుప్తంగా

మొక్కలు సద్వినియోగం చేసుకోవాలి

హుకుంపేట: ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రైతులకు కొబ్బరి మొక్కలను ఎంపీపీ రాజుబాబు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎంపీడీవో వెంకటరమణ, ఏపీవో లింగమూర్తి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు విశ్వేశ్వరరావు తదితరులున్నారు.

ముంచంగిపుట్టు: బుంగాపుట్టు, లక్ష్మీపురం పంచాయతీల్లో ఎస్ఆర్ఈజీఎస్ సహకారంతో రైతులకు మొక్కలను పోలీసులు పంపిణీ చేశారు. ఎస్ఐ కె.రవీంద్ర మాట్లాడుతూ రైతులు గంజాయి సాగుకు దూరంగా ఉండి, వాణిజ్య పంటలు సాగు చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. ఏపీవో సూరిబాబు తదితరులున్నారు.

పోడు పట్టాల కోసం వినతి

ముంచంగిపుట్టు: అర్హులకు పోడు పట్టాలు అందజేయాలని కోరుతూ గిరిజన సంఘం నాయకులు తహసీల్దార్ నర్సమ్మకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ త్రినాథ్, నాయకులు లైకోన్, భీమరాజు తదితరులున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న ఎంపీపీ బాబూరావు

చింతపల్లి: మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఎంపీపీ వంతల బాబూరావు మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. పలువురు సభ్యులు లేవనెత్తిన అభ్యంతరాలకు అధికారులు సమాధానాలు చెప్పారు. ఎంఈవో ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల హాజరులో ప్రభుత్వం నూతన విధానం ప్రవేశపెట్టడం వలన మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పూర్తి స్థాయిలో పంపిణీ చేశామన్నారు. 101 పాఠశాలలు నాడు-నేడుకు ఎంపికైనట్టు చెప్పారు. జీసీసీ గ్యాస్, సరకులు పంపిణీలో అవకతవకలు జరుగుతున్నట్లు కొందరు సభ్యులు ఆరోపించారు. దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ అన్నారు. జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎంపీడీవో సీతయ్య, వైస్ ఎంపీపీలు శారద, వెంగలరావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జల్లి హలియారాణి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో తనిఖీలు

గంగవరం: లక్కొండ గిరిజన పాఠశాలను ఎంఈవో మల్లేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. నాడు-నేడు పనులు పరిశీలించారు. విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. హెచ్ఎంలు రఘుబాబు దొర, ప్రసన్నకుమారి ఉన్నారు.

మారేడుమిల్లి: స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలను జెడ్పీటీసీ బాలాజీబాబు, ఉప సర్పంచ్ వీరబాబు సందర్శించారు. విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాలలో డ్రైనేజీ, తాగునీటి సమస్యను ఉపాధ్యాయులు తెలియజేయగా, పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. హెచ్ఎం ఆనందకుమారి తదితరులున్నారు.

సీపీఎం నేతల ర్యాలీ

కొయ్యూరు: అటవీ గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా మార్చాలని కోరుతూ శుక్రవారం సీపీఎం నాయకులు ర్యాలీ చేపట్టి, అనంతరం తహసీల్దార్ తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. అటవీ చట్టాలు అమలు చేయాలని, అర్హులకు పోడు పట్టాలు అందజేయాలని వినతిలో కోరారు. అప్పలనాయుడు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం : గోదావరి, శబరి వరద బాధితులకు తక్షణ సాయం అందించాలని, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ సీపీఎం నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అనసూయకు శుక్రవారం వినతిపత్రం అందించారు. నాగేశ్వరరావు, సీతారామయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

గంగవరం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తహసీల్దార్ ఎం.శ్రీమన్నారాయణ శుక్రవారం సందర్శించారు. ఓపీ రిజిస్టర్, బర్త్ వెయింట్ రూమ్, ల్యాబ్‌లను ఆయన పరిశీలించారు. కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియపై వైద్యాధికారులతో ఆయన చర్చించారు. టీకాల వివరాలను సిబ్బంది నుంచి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి, ఇన్‌చార్జి ఏడీఎంఅండ్‌హెచ్‌వో అనూష తీట్ల, వైద్యులు సాయి రతన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జిలానీబాషా, ఆరోగ్య మిత్ర సునీత పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుని నిమజ్జనం

పెదబయలు: రోగులపేట, వెల్లపాలెం, సీకరి గ్రామాల్లో వినాయక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. థింసా నృత్యాల నడుమ ఊరేగింపు సాగింది. మత్స్యగెడ్డలో గణనాథుని విగ్రహాలను నిమజ్జనం చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మహానేతా.. మనసా స్మరామి

- గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి
- వాడవాడలా సేవా కార్యక్రమాలు



దుంబ్రిగుడలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఈశ్వరి, నేతలు



చింతపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



సీలేరులో వైఎస్సార్ చిత్రపటం వద్ద నేతల నివాళి



రాజవొమ్మంగిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



హుకుంపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజుబాబు, నేతలు



జి.కె.వీధిలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ కుమారి, నేతలు



చవిటిదిబ్బలులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

సాక్షి,పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు, అరకులోయ, రంపచోడవరం నియోజకవర్గాల పరిధిలోని మండలాల్లోను మహానేత, దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాడేరులోని పాతబస్టాండులోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేసి, పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ నర్సింగరావు, ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, నేతలంతా పాల్గొన్నారు. జిల్లా ఆస్పత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు.

- **పాడేరులో** జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్, అటవీహక్కుల చట్టం, తదితర అనేక పథకాలను అమలుచేసి, పేదల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహానేత వైఎస్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఎంపీపీ సొనారి రత్నకుమారి, వైస్ ఎంపీపీ కనకాలమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు సరస్వతి, ఎంపీటీసీలు నర్సింహమూర్తి, రామకృష్ణపాత్రుడు, సర్పంచ్‌లు మీనా, సీతమ్మ, బసవన్నదొర, చిట్టిబాబు, రాంబాబు, పార్వతమ్మ, బొంజుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు రాంబాబు, నాయకులు మంగ్గన్నదొర, రమణమూర్తి, గంగరాజు, కన్నాపాత్రుడు, సూరిబాబు, దశమూర్తి, పాస్టర్ బాబూరావు, కొండాజీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: మండల కేంద్రంలో జరిగిన మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. రైతులకు రాజ్‌మా విత్తనాలు పంపిణీ చేశారు. ఎంపీపీ ఉషారాణి, వైస్ ఎంపీపీలు రామన్న, సుమాంజలి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి శ్రీను, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, నాయకులు అరుణకుమారి, రఘునాథ్, అప్పాలు, గులబి, యాసీన్, సాంబ, ఏడీ శ్రీధర్‌రావు, ఏఈవో చిన్నయ్యదొర, ఎంపీడీవో కళ పాల్గొన్నారు.

అడ్డతీగల: మండల కేంద్రంలో జరిగిన మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు మరువలేనివన్నారు. పేదల గుండెల్లో మహానేత వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనేక తాగునీటి ప్రాజెక్టులు నిర్మించి అపర భగీరథుడిగా నిలిచారన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో జరిగిన దివంగత సీఎం డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నా జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. స్థానిక సీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్‌లు రమేష్, నీలకంఠం, భాగ్యవతి, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, కమల, పార్వతమ్మ, నేతలు మత్స్యలింగం, జగబందు, రామ్మూర్తి, గాసిరావు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరిలో.. ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, నాయకుడు మధుసూదన్, తదితరులను ఎంపీపీ శెట్టి నీలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్ సన్మానించారు. సర్పంచ్‌లు అప్పారావు, పెంటమ్మ, భీమ్మలమ్మ, ఎంపీటీసీ తొటినాయుడు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కృష్ణమూర్తి, కో-ఆప్షన్ సభ్యుడు మదీనా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యనారాయణ, దానియేలు, స్వామి, గంగులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడలో.. ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, వైస్ ఎంపీపీ ఆనంద్‌రావు, ఎంపీటీలు రామరావు, విజయ, రాజేశ్వరి, సర్పంచ్‌లు హరి, వెంకటరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కొములునాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సొర్రు, నాయకులు శ్రీరాములు, సింహాచలం, కృష్ణారావు పాల్గొన్నారు.

హుకుంపేటలో.. ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ మత్స్యలింగం, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు విశ్వేశ్వరరావు, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తిబాబు, సర్పంచ్‌లు సాంబ, సత్యవతి, పూర్ణిమ, ఈశ్వరమ్మ, శ్యామ్‌సుందర్, చిన్నారావు, చంటమ్మ, లక్ష్మయ్య, ఎంపీటీసీలు నాగరాజు, భీమలింగేశ్వరరావు, సింహాచలం, మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, నాయకులు చినసత్యం, రాంబాబు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. బాకురు ఎంపీటీసీ సభ్యురాలు రజిని యాచకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పెదబయలులో.. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ, రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ సన్యాసి, జెడ్పీటీసీ బొంజుబాబు, సర్పంచ్‌లు సురేష్‌కుమార్, కృష్ణారావు, మత్స్యరాజు, వైస్ ఎంపీపీ రాజుబాబు, నాయకులు ఆనందరావు, గంగాభవానీ, కనకరాజు, సింహాచలం, సూరయ్య, కొండబాబు, బాలన్న తదితరులు పాల్గొన్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌కు రూ.10వేల విలువైన కుర్చీలను నాయకులు వితరణ చేశారు.

జి.మాడుగులలో.. జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు, పాడేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గాయత్రి, సర్పంచ్ రామకృష్ణ, రాంబాబు, ఎంపీటీసీలు విజయకుమారి, సన్యాసిదొర, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మత్స్యకొండంనాయుడు, నాయకులు గంగరాజు, నాగుర్‌బాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.

చింతపల్లిలో.. జెడ్పీటీసీ బాలయ్య, సర్పంచ్ పుష్పలత, డీసీసీబీ డైరెక్టర్ సీతారామ్, ఎంపీటీసీలు పద్మ, అనూషదేవి, నాయకుడు రవి తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధిలో.. ఎంపీపీ బోయిన కమారి, వైస్ ఎంపీపీలు దేముడు, ఆనంద్, సర్పంచ్‌లు కాసులమ్మ, సుభద్ర, కృష్ణవంశీ, ఎంపీటీసీలు, నాగమణి, సరస్వతి, చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జల్లి హలియారాణి, కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ ప్రసాద్, నాయకులు సుధాకర్, ప్రసాద్, దావూద్ తదితరులు పాల్గొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

కొయ్యూరులో.. ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ నూకరాజు, సర్పంచ్‌లు ముసిలినాయుడు, రాజకుమారి, ఎంపీటీసీ అప్పారావు, నాయకులు రాజులమ్మ, సుధాకర్, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

సీలేరులో.. నాయకులు కృష్ణమూర్తి, స్వర్ణలత, అంబిక తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరంలో.. ఎంపీపీ బందం శ్రీదేవి, వైస్ ఎంపీపీ బాలకృష్ణ, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ లక్ష్మి, సర్పంచ్ బొజ్జయ్య, గుడి చైర్మన్ శేఖర్, నాయకులు రామకృష్ణదొర, తమ్మన్నకుమార్, సింహాద్రి, కాంతం, రూతు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నంలో.. నాయకులు సత్యనారాయణ, మురళీకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో... ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ జ్యోతి, వైస్ ఎంపీపీ చంద్రరాణి, నాయకులు రామకృష్ణ, వెంకటేష్‌రాజు, కుశరాజు, మురళీకృష్ణ, శుభలక్ష్మి, శాంతకుమారి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో.. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీలు గంగాదేవి, రామతులసి, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లుదొర, రాజులమ్మ, పార్వతి, నాయకులు పావని, రాఘవరెడ్డి, అనసూర్య, రాజారావు, బాబి, నాగేశ్వరరావు, సొసైటీ చైర్‌పర్సన్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లిలో.. ఎంపీపీ సొర్ల లలితకుమారి, జెడ్పీటీసీ బాలాజీబాబు, వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్‌లు జాకబ్, ప్రేమ్‌లత, నాయకులు అనిల్‌ప్రసాద్, ధర్మరాజు, వీరబాబు, చంటి, అనుదీప్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాకలో.. ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, అప్పలరెడ్డి, సుకోనాయక్, రేవతి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. వృద్ధాశ్రమంలో రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.

వై.రామవరంలో... జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ విశ్వమ్మ, సర్పంచ్‌లు చిన్నమ్ములు, సత్యనారాయణరెడ్డి, నూకరాజు, నాయకులు అప్పారావు, త్రిమూర్తులు, రమేష్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెంలో.. సర్పంచ్ జ్యోతి, నాయకులు శ్రీను, పాపారావు, నారాయణమూర్తి, కృష్ణ, సుజాత, రమాదేవి, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.

కూనవరంలో... ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ విజయ, మేరుకులం కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, ఎండోమెంట్ అధ్యక్షుడు హరనాథ్, వ్యవసాయ జిల్లా కమిటీ సభ్యుడు దివాకర్, నాయకులు కోటేశ్వరరావు, బాబు, భరతమూర్తి, మోహన్‌రావు, వీర్రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. కోతులగుట్ట ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.



నల్లగొండలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు



గంగవరంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ, నేతలు



మారేడుమిల్లిలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నేతల నివాళి



పురుషోత్తపట్నంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నేతలు



ఇందుకూరుపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

వీఆర్ పురంలో.. అరకు పార్లమెంట్ కన్వీనర్ సత్యనారాయణ, ఎంపీటీసీ విజయలక్ష్మి, సర్పంచ్‌లు రామారావు, శారద, నాయకులు వెంగళరావు, జయరాజ్, కాంతారావు, గౌతమ్, నరేష్ పాల్గొన్నారు.

చింతూరులో... ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ సుధాకర్, సర్పంచులు నాగార్జున, ప్రసాద్, సుబ్బలక్ష్మి, భద్రమ్మ, పీఏసీఎస్ చైర్మన్ విజయరెడ్డి, నాయకులు కృష్ణ, రాంప్రసాద్, ఖాదర్, షరీఫ్, ప్రేమ్‌నాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



రంపచోడవరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు



పొల్లూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



రేఖపల్లిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద గ్రామస్తులు, నేతల నివాళి



చింతూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కూనవరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, నేతలు

పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే పాల్గుణ

దుంబ్రిగుడ: వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతం కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యకర్తలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, నాయకులతో శుక్రవారం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి ప్రణాళిక తయారు చేయాలన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. గ్రామాల్లో సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, ఎంపీటీసీలు రామారావు, రాజేశ్వరి, చిరంజీవి, సర్పంచ్‌లు వెంటకరావు, హరి, సుబ్బారావు, నాయకులు శ్రీరాములు, కృష్ణారావు శాంతి, సింహాచలం, గణపతి, వినోద్, లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జడ్జి రెడ్డి ప్రసన్న

చింతపల్లిరూరల్: స్థానిక జూనియర్ కళాశాలలో శుక్రవారం న్యాయ సేవా సదన్ కార్యక్రమం జరిగింది. చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి రెడ్డి ప్రసన్న మాట్లాడుతూ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతే లక్ష్యం

- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

చింతపల్లి రూరల్: గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. లోతుగెడ్డ పంచాయతీలోని పలు గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కోటబంధ, కొలబంధ, గొడ్డుగుర్రాలమెట్ట, దోమలగొంది, జంగంపాకలు గ్రామాల్లో 151 గడపలను ఆమె సందర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా, సకాలంలో పథకాలు అందుతున్నట్టు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సచివాలయాల ద్వారా ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన అందుతోందన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా అర్హులైన వారికి పథకాలు అందకపోతే వెంటనే సంబంధిత అధికారులకు వలంటీర్లు తెలియజేయాలన్నారు. జెడ్పీటీసీ బాలయ్య, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ హలియారాణి, సర్పంచ్‌లు సునీల్, పుష్పలత, మండల పార్టీ అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జి.మాడుగుల: మండల కేంద్రంలో 33కేవీ లైన్‌లో స్తంభాల మార్పు, లైన్ క్లియరెన్స్ పనుల్లో భాగంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు పాడేరు కన్‌స్ట్రక్షన్ ఆపరేషన్ డివిజన్ డీఈ కె.మల్లికార్జునరావు, ఏఈ వెంకటరమణ, ఎల్ఐ ఎండీ షాజహాన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

షిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు

జి.మాడుగుల: రాజపురం జంక్షన్‌లో ప్రతిష్ఠించిన షిర్డీ సాయిబాబా విగ్రహానికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవోపీఆర్డీ రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌కుమార్‌తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి

పెదబయలు: గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల, తురకలవలస ఆశ్రమ పాఠశాలల్లో వైద్యాధికారి రమ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ శిబిరంలో 95 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని, అనారోగ్యంతో ఉన్న ముగ్గురిని పాడేరు ఏరియా ఆస్పత్రికి తరలించామని, 27 మందికి చర్మవ్యాధులున్నట్టు గుర్తించామన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. సింహాచలం, నర్సింగమూర్తి తదితరులున్నారు.

ముంచంగిపుట్టు: కిలగాడ పంచాయతీ పడాల్‌పుట్టుతో పాటు కేజీబీవీ పాఠశాల, పెదగూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలల్లో వైద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సుబ్రహ్మణ్యం, కృష్ణవేణి, వేదవతి, ఏఎన్ఎంలు లలిత, నీలవేణి తదితరులున్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ

కొయ్యూరు: వార్డెన్లు, మేట్రిన్లు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎవరికీ అనారోగ్యమైనా వెంటనే ఆస్పత్రికి తరలించాలని ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్ చెప్పారు. ఆయన వార్డెన్లు, మేట్రిన్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వసతిగృహాలన్నింటికి గ్యాస్ సరఫరా జరుగుతోందన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

కొయ్యూరు: మండల కేంద్రంలోని సీడీపీవో విజయకుమారి ఆధ్వర్యంలో పౌష్టికాహారం ప్రాధాన్యతపై అంగన్‌వాడీ సిబ్బందితో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతో ఆరోగ్యం చేకూరుతుందని, గర్భిణులు, బాలింతలు విధిగా పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు చేయించుకోవాలన్నారు.

విద్యార్థులకు హెచ్‌బీ పరీక్షలు

కొయ్యూరు: యూ.చీడిపాలెం ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు రక్తపరీక్షలు చేశారు. విద్యార్థులకు ఐరన్‌మాత్రలు అందజేశారు. హెచ్ఎం ఎం.రాజుబాబు తదితరులున్నారు.

విత్తనాలు, ఎరువుల పంపిణీ

జి.మాడుగుల: సింగర్బ, కోరాపల్లి పంచాయతీల్లో ఎంపీడీవో జయసాగర్ శుక్రవారం పర్యటించారు. గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు రాజ్‌మా విత్తనాలు పంపిణీ చేశారు.పాఠశాలను తనిఖీ చేసి, విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. ఎంపీటీసీ నానాజీ, నాయకులున్నారు.

వీఆర్ పురం: రేఖపల్లి ఆర్‌బీకేలో ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ విజయలక్ష్మిలు రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు సరోజని, రామారావు, ఏఓ కృష్ణకాంత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు పరామర్శ

అనంతగిరి: ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోనేరు పార్వతమ్మను మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు రాజా రమేష్, సూర్యనారాయణ తదితరులు శుక్రవారం పరామర్శించారు. స్వామి, గంగులు, రఘునాథ్ ఉన్నారు.

చీరలు పంపిణీ

కొయ్యూరు/గంగవరం: జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా రాజేంద్రపాలెంలో నాయకులు చీరలు పంపిణీ చేశారు. బుజ్జిబాబు, జయంతి, లక్ష్మణ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. గంగవరం నాయకులు సిద్దూ, గోవింద్ తదితరులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

వాటర్ ట్యాంకు నిర్మాణానికి చర్యలు

మారేడుమిల్లి: మండల కేంద్రంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్టు సర్పంచ్ జాకబ్, వైస్ సర్పంచ్ వీరబాబు చెప్పారు. వారు మాట్లాడుతూ పంచాయతీలో 60వేల లీటర్ల వాటర్ ట్యాంకు నిర్మాణానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి వారు శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.

టీడబ్ల్యూటీఏ కమిటీ నూతన కార్యవర్గం

సాక్షి,పాడేరు : గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం పాడేరు మండల శాఖ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. మండల అధ్యక్షుడిగా సోమరాజు, ప్రధాన కార్యదర్శిగా చంద్రబాబు, గౌరవాధ్యక్షుడిగా రంగారావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దామోదరం, సత్యంపడాల్, ఈశ్వరరావు, దిలీప్‌కుమార్, జాయింట్ సెక్రటరీలుగా నళిని, పడాల్, కొండబాబు, హరి, రామారావు, మహిళా కార్యదర్శులుగా రాణి, కృష్ణవేణి, కోశాధికారిగా వరప్రసాద్, మహిళా ప్రతినిధులుగా శారద, ఈశ్వరి, దేవుడమ్మ, కుమారి తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. వారికి పలువురు అభినందనలు తెలిపారు.